సదాశివ పేట
సనాతనులు కాలుదువ్వుట

ఇక్కడిసనాతనవాదధారి పండితులు ఆర్యసమాజముపై బడిపడి యెన్ని రోజులనుండొ వారిచేత నైజంగా ప్రయత్నించి తమహృదయములలో ఈర్ష్యకు తావిచ్చి పౌరాణికులు అనర్గళ పాండిత్యమువ్యయపరచి వేదప్రమాణములనొల్లక వైదికధర్మానుయాయులభయపెట్టి ఆర్యసమాజకార్యకర్తల వంచించుటలో అలసటచెందక తీవ్రగతితో యావచ్ఛక్తి వినియోగించిరి.

ఈగ్రామపౌరాణికులు వైదికధర్మానుయాయులపై తమశక్తిని ప్రయోగముజేసిరి. అయినను సమాజకార్యక్రమముధారాళముగ మూడుసంవత్సరములుజరిగెను. ఆనంతరత్రివర్ష వార్షికోత్సవము ఆర్యసమాజమువారిచే గతవైశాఖమందుమహావైభవముగ జరుపబడెను. అప్పుడువారినిపిలువగ ఉత్సవములోపాల్గొనిరికాని యాతర్యణములోవారికి శంకోత్పత్తికలుగలేదు శంక చేయలేదుకాని ఉత్సవానంతరము మరుదినము రామ మందిరములో సభజేసి వైశ్యయువకులపిలిచి ఆర్యసమాజఉత్సవములోనికి ఎందుకువెళ్ళినారనిన్ని ఈసారిసమాజములోనికిపోవద్దనిన్ని పోయినబహిష్కారమని ఆర్యసమాజముపై సత్యార్థప్రకాశపుస్తకముపై ఆక్షేపించి దుర్భాషలాడిరి అందుపైఆర్యసమాజమంత్రిగారు సమాజపక్షమునఒకలేఖ ఆక్షేపించినమహాశయులకువ్రాసిపంపిరి. లేఖలోనుండుసమాచారమేమన

ఉత్సవములో మాత్రము శంకచేయక ఉత్సవానంతరము పండితగణమువెళ్ళిపోయిన తర్వాతతమతావులోఅమాయకులగు బాలురముందరలేనిపోనిభ్రమపుట్టించుచున్నారు. అట్లుతమకుభ్రమయుండినయెడల సత్యాసత్యవిచారముజేసుకొనుటకు శాస్త్రార్థముకొరకు ఛాలెంజ్ యిచ్చుచున్నామని లేఖపంపబడెను. అందుకువారు నియమబద్ధసభలో శాస్త్రోక్తముగమాట్లాడుటకు సంసిద్ధులమని తెల్పిరి. అందుకుప్రతిసమాజపక్షమునలేఖ ఇట్లువ్రాయబడెను. తమసభకునియమము తెల్పి నియమములు తెల్పినమేము సిద్ధముగానుండగలమని తెల్పబడెను అందుకువారు (పౌరాణికులు) నిరుత్తరులైరి సుమారు రెండువారములకు ఎక్కువకాలము గడచిపోయెను.

జ్యేష్ఠకృష్ణ౧౪-౧౩౫౦ సనాతనధర్మసభఏర్పాటుచేయబడినది. అప్పుడుఏమికానున్నదో తెలియదు. ప్రస్తుతముఆర్యసమాజికమోతు అనుపుస్తకము చదివి అమాయకులలో భ్రమగలుగజేయుచున్నారు. ఇంకా సమస్తకాఖండన అనుపుస్తకముతేగ అందులకువెళ్ళినారు. ఇంతేగాక ఏమేమిపుస్తకములుతేనున్నారో తెచ్చినవిజయమో పరాజయమో కడపటతేలగలదు.

బాలికా పాఠశాల

సదాశివపేట

౧౦-౭-౪౧

ఇక్కడి సర్కారీబాలికాపాఠశాల కొన్నాళ్ళనుండినడచుచున్నది. అందుఒకహిందూఅధ్యాపకురాలు హిందూబాలికలకు ప్రాథమికవిద్య చెప్పుచుండును. మరి మహమ్మదీయబాలికలకు సహితము మహమ్మదీయఅధ్యాపకురాలు ఉర్దూలోచెప్పుచుండును. అయితే ఒకశాఖలో బాలికలకు బెంచీ ఏర్పాటుచేసి యింకొకశాఖలో లేకుండుటకుకారణమేమో తెలియుటలేదు- బెంచీలులేనిశాఖవారు క్రిందచాపలపై కూర్చొనుచున్నారు,

విషాదము

స్వస్తిశ్రీవృషసం॥ జ్యేష్ఠబ॥౧ నాడు హైద్రాబాదులోని శ్రీఉమామహేశ్వర గ్రంథాలయము సభ్యులమగు మేమందరమును శ్రీయుత చిలకారామయ్యగారిధర్మపత్ని లక్ష్మమ్మదేవి గారి ఆకాలమరణమును గురించి విచారమును తెలుపుచు లక్ష్మమ్మదేవిగారికి శాశ్వతమోక్షము కలుగగలందులకు ఈశ్వరునిగురించి ప్రార్థిస్తూ వారికుటుంబముకు సానుభూతిని తెలుపుచున్నాము.

ఇట్లు
ఉమామహేశ్వరగ్రంథాలయ
సహాయకార్యదర్శి
దర్గదుర్గయ్య

ఈరానీల దండయాత్ర

ఈరానీలుఇంతవరదివరకు గతఆదివారం వికారాబాదుసంతకువెళ్ళిరి ఆనాడుసంతలోవారు తమకుపొట్టకులేదని కొందరివద్దభిక్షమెత్తి కొందరివద్దమోసగించి సైకలువశులుజేసుకొని మరునాడు మోమిన్‌పేట [సర్ఫెఖాస్]కువెళ్ళిరి. ఆనాడు అక్కడివారినిభిక్షముమనగా గ్రామప్రజలు చందాలువేసికొని వారిగ్రామంలోకిరానివ్వకుండ వెలుపల సర్కారీబంగ్లాలోఉంచి ముప్ఫయిరూపాయిలియిచ్చిరట. అక్కడఆనాడుబసజేసి అక్కడినుండి సదాశివపేటకువెళ్ళినారు, సర్కారీపోలీసులువెంబడి కాపలాయున్నారు కేశువాలమందిని మోసపుచ్చప్రయత్నించిరి. కానిప్రయోజనమేమికాలేదు ఉదయం బుధవారంసంతఉన్నది ఏమేమిఘటనలుకాగలవోయేమో?

మాచిలుకూరు యాత్ర

ఆష్టమాంధ్ర మహాసభాహ్వాన సంఘమువారి పిలుపుపై మా పాఠశాలలోని కొందరుబాలికలతో (గైయిడ్సు) ఉపాధ్యాయులముఉపాధ్యాయినులముబస్సుపైబయలుదేరి చిలుకూరుచేరితిమి అనుకొనినంతజనసంఖ్య లేకుండుటచే మాకే కాక వచ్చినవారందరికిని విడుదులు విశాలముగానుండెను. మా పాఠశాలవిద్యార్థినులు (గైయిడ్స్, బ్లూబర్డ్స్, స్వయంసేవికలు) యథాశక్తిని సభాకార్యక్రమములలో పాల్గొనుటయేగాక అచ్చటచ్చటనిలిచి సభలోని కలకలమును మాన్పుచు, వచ్చువారి నాహ్వానించుచు పోవువారికి త్రోవజూపుచుసభవారికి సహాయమొనర్చిరి. పెక్కుపందెములలో సరళయను 3వ ఫారము బాలిక గెలుపొంది బహుమానములబడసెను ఆహ్వానసంఘమువారిచే స్త్రీలవిషయములో జూపబడినప్రత్యేకాదరము పశంసాపాత్రమై యుండెను. అచ్చటినీరుఆంతరుచి కాకున్నను జబ్బు మాత్రము చేయలేదు. ఇట్టిమహాజనసంఘమునకు సదవకాశమునుగలుగజేసిన ఆహ్వానసంఘమువారునుమహాసభాధికారివర్గము వారునుగొనియాడ దగినవారు

ఇట్లు
ఉపాధ్యాయినులు,
(హైదరాబాదు) బాలికలఉన్నత పాఠశాల
నారాయణగూడెము.

ఆంధ్రమహాసభ
చిల్కూరు

బాలికలవ్యాయామ ఖేలనాది పోటీ పరీక్షలు

మహిళా మహాసభాధ్యక్షురాలగు శ్రీమతి రంగమ్మ ఓబలరెడ్డిగారి పర్యవేక్షణక్రింద చిల్కూరురైతుపల్లెలో క్రిందిపోటీపరీక్షలు 30వ తేదినాడుదయము జరుపబడినవి.

పరుగుపందెము, గరిటెగోలీలపందెము, త్రాడుతోసెగురుట, వింతకుర్చీపందెము, కుండనుపగులగొట్టుట, పెన్సిలుగుండుసూదుల పందెము, రింగులపందెము

పైపోటీలలో విజయమందినబాలికలకు 31వ తేదిసాయంకాలమున మహాసభాధ్యక్షులు శ్రీయుతనారాయణరెడ్డిగారిద్వారా బహుమతులను ఆహ్వానసంఘమువారు ఇప్పించిరి. ఎక్కువబహుమానమును 3వఫారము విద్యార్థినియగు సరళయనురెడ్డిబాలికపొందెను. స్వచ్ఛందసేవకదళాధిపతి శ్రీజనార్దనరెడ్డిగారు ఈబాలికకు ప్రత్యేకబహుమానమొసంగి ప్రోత్సహించిరి.

జిన్నా రాయచూరు
స్టేషనులో

ఖాయిదె ఆజంజనాబ్ మహమ్మదలీ జిన్నాగారు మైసూరునుండి బొంబాయికివెళ్ళుచు రాయచూరుస్టేషనులో బండిఆగినప్పుడువారిని రాయచూరులో ముస్లింవిద్యార్థులుకలిసిరి, వారలుకరిలేవరకుమాట్లాడిరి "మీకు సమర్పించుకొనుటకు మావద్దఏమిన్నిలేదు. అవసరంపడితే ఇస్లాంసేవలో ఆత్మసమర్పణంచేసుకొంటాము"

గ్రంథ నిషేధం

ఈక్రిందిపుస్తకాలు హైద్రాబాదుసంస్థానంలో రాకూడదని నిషేధింపబడినవి- "ఇత్తెహాదు అధ్యక్షుని జీవరానిజీవితం" "కాఫిర్‌కోట్" అను ఉర్దూపుస్తకం, సంగీతరత్నప్రకాశ- రెండవ భాగం హిందీగ్రంథం. ఆర్యచరిత్రమాలా ౨వ భాగము మహాత్మా నారాయణస్వామి అను గ్రంధము భారతభాగిఅనుహిందీపుస్తకం-

౧౦౦ పాఠశాలలు

హైద్రాబాదురాష్ట్రం జిల్లాలలో౧౦౦ క్రొత్త పాఠశాలలను ౧లక్షరూపాయలతో ప్రభుత్వము వారు స్థాపించనున్నారట-

గోలకొండపత్రిక

వృషనామసం॥ర జ్యేష్ఠ బ॥ ౭

సోమవారము

జమాబంది రుసుములు

తెలంగాణాలో నే తరీ సేద్యము విశేషముగా ఉన్నది. తెలంగాణా రైతులకు దీనివలన లాభానికి మారుగా ఆర్థికముగా నైతికముగా నష్టములు కలుగుచుండుట చేతివారు కర్ణాటక మహారాష్ట్రులకన్న చాలా వెనుకబడి యున్నారు. ఆర్థికముగా నష్టమున్నదంటే అర్థమున్నది కాని నైతికముగా నష్టమున్నదనుట విచిత్ర తర్కముగాదా అనిఅనేకులు ఆశ్చర్యపడవచ్చును. కాని మేము ఆమాట పరిశీలనముగానే అంటున్నాము. జమాబందిలోని చిక్కులు కొన్ని సమయాలలో పాతవక్రీల్లికే నష్ట కొక్కువు. "కమ్నావళ్లాల, పడావా, బిలావతేపడావా, ఇజాఫా, మాఫీ, తలబ్ మాల్, కావాశ్, శివాయెజమాబంది, హైబెండీ, అందరూనే ఆయాకట్టు, బెరూనె ఆయాకట్టు, జరియాముష్తరికా" ఇట్టి పెన్నన్నో చిక్కులు పుట్టలు పుట్టలుగా ఉన్నవి. పటేలుపట్వారీలు మొదలు కొని, సేప్కారు, గిర్దావరు, తహసీల్దారు మున్నగు అధికారులవరకు రైతులను బెదరించుటకు, లంచాలుతినుటకు, నష్ట పెట్టుటకు, కష్టపెట్టుటకు, చాలా అవకాశాలున్నవి. మూలశాసనములోనే (బిటిషిండియాలోని పద్ధతులను గమనించి ఇట్టి అవకాశాలు అధికారులకు కలుగకుండా సవరించనంత వరకు యీలోపాలు పోనేరవు. పట్వారీ రైతులనుండి కొంతలంచముతీరును. ఇవ్వకపోయినా బిలావతేపడావా అనివ్రాస్తాడు. లేకుంటే సర్కారీసీరు తన భావికింది భూమికిపెట్టు కొన్నాడు. తలభ్ మాల్ కాలేదు అని వ్రాసుకొంటాడు. రైతుకీసంగతి తెలియదు. గిర్దావరుకూడా సరిగాచూడక తో విచారించకనో మరేమంచికారణముచేతనో చెడ్డకారణముచేతనో పట్వారిమాట నే ధ్రువపరచు నసూసును. రైతుకప్పుడేమ్న తెలియదు. పంటలంతా ఇంటికి వచ్చును. పన్నులవసూలుప్రారంభమగును. ఇప్పుడుతనకు పంటపండకున్నా తాను మొదట పట్వారీకి లంచం ఇచ్చుకోనందున పై అధికారులవద్ద మురాఫాలు చేసుకోవలసి వచ్చును. పంటపండినాలేనో పైఅధికారికేమి తెలుసును. మరిపైరునాశనమంటే పోయిఉండు రుండకనా. అన్ని పొలాలను అప్పటికే పాసి ఉంచియుంటాను. ఒకరిద్దరు జమాబందీ నియమాలెట్లున్నా సాధారణగ్రామాలలో జరుగుతున్నా ఉండును. ఇంతకూ రైతు కేమిటొం. మొదలే పట్వారీకి కొంతలంచమిచ్చుకొనిన మేలా లేక కచ్చేరీలుతిరిగి వకీళ్లను పైఅధికారులకునామములిచ్చుకొనుట మేలా అనుపదే రైతి ముందు తెలంగాణా రైతు . చెడిపోవుచున్నాడు అని మొదటనే అన్నాము.

ఇట్టి పరిస్థితులను గమనించియే శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు శాసనసభా సభ్యులుగా ఉన్నకాలములో జమాబందీ సంబంధములో రైతులు కచ్చేరీలలో ఇచ్చుకొను అన్ని విజ్ఞప్తులపై స్టాంపు (టికెటు) రుసుము ఉండగూడదను చిత్తుశాసనమును ప్రవేశపెట్టిరి. వారి సభ్యత్వకాలములో అది చర్చకే రాకపోయెను. తర్వాత దానినే మందుముల నరసింగరావుగారు ప్రవేశ పెట్టిరి. అదికూడా యీ రెండేండ్లనుండి ఆలస్యమగుచు తుదకు సెలెక్టు కమిటీలోకి పంపబడెను. అక్కడ ఒకతర్కం ఒయలు దేరెను. రైతువకీళ్లకు "ఫీసు" ఇచ్చుకోవచ్చును. అర్ధరూపాయి స్టాంపు వద్దనే వారికి ముఖమువాచినదా అని అన్నారు. తుదకు కన్నీటి తూడ్చుగా తహసీలు డివిజనులో ఇచ్చుకొను విజ్ఞప్తులకు స్టాంపులేదులే అని రైతును ఒదార్చి శాసనసభకు పంపినారు.

రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారికి రైతులంటే చాలా ప్రేమ. వారికష్టాలు వారిభావాలు వారుబాగా ఎరుగుదురు. వారువెంటనే ఒకసవరణ తెచ్చిరి. జమాబంది సంబంధములో రైతులిచ్చుకొను విజ్ఞప్తులపైన నకళ్లకొరకిచ్చు వాటిపైన, వాటి సంబంధములోని ఇత్తెలాయినవి తెప్పించుట, మున్నగు చిల్లరవిజ్ఞప్తులపైన స్టాంపు (టికెటు) నిబంధన ఉండగూడదని రాజా బహద్దరుగారు సవరణ తెచ్చిరి. దానిపై వాదోపవాదాలు ముచ్చటగా జరిగినవి. అందు రెండువాదాలను మనము గమనించవలెను.

ఒకటి మౌల్వీలియాఖతుల్లాగారి వాదము. వారేమన్నారంటే — రైతులు మొకద్దమాలు చేసే అలవాటులో పడినారు అనిఅన్నారు. రైతులకు ఈమరాచార తెందుకుకలిగిందో యేమో. వారికి తిండియే సరిగాలేకుంటే యీవినోదాల కెందుకెగబడినారో యేమో! రైతులు నిజంగా అట్టివారా రైతులంత సెలవితిక్కువవారా ఎవరైనా కచ్చేరీకెక్కినారంటే ౧౦ రూపాయీలు ఖర్చుపెట్టుకుంటె ౨ రూపాయీలైనా లాభం ఉంటుందంటే నపనిచెస్తారు. లేకపోతే ౧౦ రూపాయీలు ఖర్చుపెట్టి కొని ౧ రూపాయీలు సంపాదించుకొని వచ్చే బుద్ధిమంతుని మేమింతవరకు చూడలేదు. ముసేదక్కని కానిన్నట్లుగా ఎన్నియో సందర్భాలలో కొన్నిపాటి అన్యాయంవికాల అంటగట్టుటపై రైతులు ఎక్కువతక్కువలు పెట్టుకోలేక వాటి ప్రైమరీఫాలు చేయక నోరుమూసుకొని చెల్లించుచూవచ్చినారు. వకీళ్లకు "ఫీసు" ఇచ్చుకొనగలుగువారు సర్కారుకు ౧ అణాలస్టాంపు ఇచ్చుకోలేరాఅని లియాఖతుల్లాగారు కూడసలక్షేపణ చేసినారు. వకీళ్లు చాలామారులు ఉచితంగా రైతులకు పైరవీచేసినారు. వకీళ్లకు ఫీసుయిచ్చినా పైనుంచి ఎక్కువ మాకీలాభముంటేనే రైతులు వకీలును నిలబెట్టు తారు. అసలు పట్వారీ మొదలుకొని అధికారులు జమాబందీలో న్యాయమే ప్రదర్శించితే వకీళ్లను రైతులెందుకు ఆశ్రయించుతారు. వకీళ్లకు ఫీసుకూడా చెందకుండా రైతును లియాఖతుల్లావంటి అధికారులు కరుణించే ఆలోచనచేయవలెను. కాని యీమధ్య ఆదాయం తగ్గిపోయిన వకీళ్లను తూలనాడితే యేమిలాభం! ఈవిధంగా టికెటు లేకుంగా చేసిన త్రిస రైతులు కట్టలుకట్టలుగా ఈ విజ్ఞప్తులు టపాలోనే పంపి అధికారులకు ఊపిరి ఆడనియ్యరుఅని లియాఖతుల్లాగారు వాపోయినారు. అయితేఅధికారులెవరి కొరకేర్పడినారు. రైతుల కొరకా లేక జీతాలుపుచ్చుకొనడే వానికేనా? అధికారులు కష్టపడి ఓపికపట్టి అన్నింటిని న్యాయబుద్ధితో విచారించి తీర్పుచేయవలెను. అధికారులకు ఊపిరి బాగా ఆడేదానికి టికెటును మాఫీచేయకుండా ఉండడముమానము బాగుండదా? అట్లైతే ఎక్కువ టికెటును నిర్ణయించితే ఇంకాబాగు టుండదవలసినదేనా? సర్కారీ ఖజానాకు నష్టము కలుగుతుందని మరొక ఆక్షేపణ చేసినారులియాఖతుల్లాగారు. ఇదివాస్తవమే. కాని సర్కారీఖజానాను ఈ టికెట్ల పైకంతోనే నింపవలెనా! దానికి వేరు మార్గాలులేవా? రాజాబహద్దర వెంకట రామారెడ్డిగారు సెలవిచ్చినట్లుగా వేన వేలుతాలుతికే అధికారుల జీతాలు తగ్గించరాదా? నెలకు ౧౦౦౦ రూపాయీలపైగా జీతాలుపొందే అధికారుల జీతాలలో సరాసరి సగమువంతు కోతలుపోస్తే పనిన్నిలోపముండదు. మంచి అధికారులు దొరకకపోరు. కాంగ్రెసు మంత్రులు నెలకు ౫౦౦ రూపాయీల జీతమే తీసుకోలేదా? వారికంటే ఘనులైన అధికారులు ఎచ్చటైన ఉన్నారా! ఆవిధంగాచేసిన ఈ జమాబందీ టిక్కెట్ల అంత [illegible]దంతల ఆదాయం సర్కారీ ఖజానాలో నిలిచిపోతుంది. ఇది లియాఖతుల్లాగారి వాదం.

ఇక ఫజలుల్లాగారి వాదం. ఈజమాబందీ రుసుములమాఫీవలన రాజాబహద్దరువంటి పెద్ద వ్యవసాయకులు లాభముపొందుతారట. ముప్పై రూపాయీలలోపల పన్నిచ్చేరైతులకే యిది వర్తించవలెనట' బాగుంది! ౧౦౦ రూపాయీల జీతగాండ్రపై ఆదాయం పన్ను మాఫీ చేసి అంతకుపైగా జీతాలుపొందే ఫజలుల్లాగారివంటి అధికారుల జీతాలపై నూటికి ౨౦ రూపాయీలప్రకారం ఆదాయంపన్ను విధించితే యీలోపంతీరిపోతుందికదా! ఇంతటి సులభమార్గం ఉండగా బీదరైతుల చిల్లర స్టాంపులపై యింతగా పట్టింపుయెందుకు కలిగించుకోవలెను.

ఎట్లైతేనేమి తుదకు ఈ మాఫీల శాసనాన్ని ఓటుకుపెట్టగా ౬ ఓట్లు [illegible] అనుకూలంగాను ౬ [illegible] ప్రతికూలంగాను వచ్చెను. ఇది కొంత చిక్కుగానే ఏర్పడెను. అప్పుడు అధ్యక్షపదవిలో నున్న శ్రీ [illegible]గారు ఓటుకు ఎక్కడవేసేదిలుప్పుకొని వారే త్ప్వారే అతట్టు [illegible]. శాసనానికి ప్రతికూలంగా వారు ఓటిచ్చియుంటే శాసనమునెగిపోయేది. వారట్లు చేయలేదు. వారు రైతులపక్షంగానే ఓటునిచ్చి శాసనాన్ని గెలిపించినారు. ఇది మెచ్చదగిన విషయం.

పూర్వము పెద్ద శాసనసభలో ప్రసిద్ధియులైన విఠల్ భాయి పటేలుగారి అధ్యక్షతకాలములో ప్రభుత్వ[illegible] శాసనముపై తీవ్రవర్చలు[illegible] అనుకూల ప్రతికూలంగా సమానంగా ఓట్లు వచ్చెను. అప్పుడు విఠల్ భాయి యేమిచేసెను? "ప్రభుత్వపక్ష వాదము బలీయముగా ఉండవలెనంటే సరాసరి అధికసంఖ్యలో ఛందకములు రావలెను. అట్లురానిచో నావోటువారిపక్షంగా ఇయ్యబడదు." అనివి[illegible] భాయి సెలవిచ్చుచు వ్యతిరేకంగా తమ ఓటునిచ్చిరి. మన గౌరవనీయులైన అబ్దులజీజు మంత్రిగారును మంచిపంథాను(Precedent)ఏర్పాటుచేసినారు. ఇట్టిసందర్భాలలో అధ్యక్షులైనవారు ప్రజాపక్షంగానే తమఓటు నియ్యవలెను. ఆవిధంగాచేసినందులకు వారికి రాష్ట్రరైతులోకమంతయు కృతజ్ఞతాబద్ధమైయున్నది వారి కందరును ధన్యవాదాలియ్యగలరు.

ఈశాసనం తెలంగాణా రైతులకు చాలా ఉపకారంచేసినదినది. మాల్గుజారీశాఖవారు అసలు జమాబందిలో కల ఇబ్బందులనే తొలగించుటకై ఒక కమిషనుఏర్పాటుచేసి ముఖ్యులైన వకీళ్ల అభిప్రాయాలను ముఖ్యరైతుల అభిప్రాయాలనుతీసుకొని (బిటిషిండియాలో— ముఖ్యముగా మదరాసు రాజధానిలో ఏసౌకర్యాలున్నవో విచారించి రైతులకు పటేలుపట్వారీలనుండి మొదలుకొని పైఅధికారులవరకు ఇబ్బందులులేకుండాచేయుటకై జమాబందీ శాసనంలో మార్పులు చేయవగలరని కోరుచున్నాము.

హిందూశాసనాల ఉపసంహారణ

రాజాబహద్దరు వెంకట రామారెడ్డిగారు హిందూస్త్రీల హక్కులను గూర్చిన తమబిల్లును శాసనసభలోప్రవేశపెట్టుటను విరాకరించి వాపసు తీసుకొన్నారు. మందుముల నరసింగరావుగారును తమ హిందువుల వారసత్వము చిత్తుశాసనాన్ని వాపసు తీసుకొన్నారు ఏకసంచిపనిచేసినారు. బాల్య వివాహశాసనము పడగొట్టబడిన తర్వాత శాసనసభమూసేవరకు ఇట్టి శాసనాలు తేకూడదని అనాడే మేముహెచ్చరించియుంటిమి. వీరికి మా ధన్యవాదాలు సమర్పించుకొంటున్నాము.

నైజాం ఆంధ్రమహాసభవారి వింత వైఖరి

పల్లెల. శ్రీరామమూర్తి

అసిస్టెంటు సెక్రటరి ఆంధ్రమహాసభ, బెజవాడ

ఇటీవల చిలుకూరులోజరిగిన నిజాంరాష్ట్రాంధ్రమహాసభలో నిజాంరాష్ట్ర ప్రముఖులమధ్యము అనువెలువడ్డ సానుభూతితీర్మానములో (బిటిషాంధ్రప్రముఖులను గిడుగు వెంకటరామమూర్తి జయంతి రామయ్యపంతులు, న్యాపతి సుబ్బారావుపంతులు గార్లు పేర్లుకూడచేర్చుమని కామ్రేడును కోదాటి నారాయణరావుగారుపపాదించిన సవరణ త్రోసివేయబడినట్లు పత్రికలందు ప్రకటింపబడుటచూచి విస్మయంచుచున్నాము. ఈసవరణము ప్రతిఘటించుటకు సాహసించినవారు యెవరో తెలియనివారైన చింతలేదు కాని ఒకతూరి నిజాం రాష్ట్రాంధ్రమహాసభాధ్యక్షులైన శ్రీమందుముల రామచంద్రరావుగారే ఉండుటకుండుట ఆశ్చర్యముకలిగించినది. ఈతీర్మానము రామచంద్రరావుగారే దృష్టితో ప్రతిఘటించిరో వారేసమాధానము చెప్పవలసియున్నది ఆతీర్మాన సవరణము ప్రతిఘటించుటలో రామచంద్రరావుగారు తామాంధ్రులని పరిణామున సుదవారించిన మున్నొందు ప్రముఖులు తిరుపోద రాంధ్రులేనని మరచిపోయిరాయని సంకేతముకల్గుచున్నది. ఈ

దను చిలుకూరుసభాతీర్మానముచూచి నిజాం ఆంధ్రులు (బిటిషాంధ్రులను బహిష్కరించుచున్నారాయని తలచవచ్చునా [illegible] ఆయుస్సు ప్రముఖులకువట్టినదోసము (బిటిషాంధ్రదేశములో జన్మించుటయేనా అను పరిశీలనము తెలిసిన [illegible] ఆంధ్రభాషకేక, దేశకేక, ఇంతింతనరాని సేవలుచేసి వారిసేవలను స్మరించుటకు నిజాం ఆంధ్రసభవారికి అధికారములేదా. అట్టిప్రముఖులమరణముకు సంతాపము తెలుపు శక్తిలేనంతటి సంకుచితత్వము నిజాంరాష్ట్రాంధ్రసభ కు వచ్చినదా ఏమి [illegible] ఆంధ్రులు [illegible] నిజాంరాష్ట్రాంధ్రసభవారు చూపిన యీ (హ్రస్వదృష్టి [illegible] [illegible].

ఇప్పటి (బిటిష్) ఆంధ్రమహాసభలో స్థాయి సంఘమున నిజాంరాష్ట్రమునకు ప్రాతినిధ్యములేదని చిలుకూరుసభవారు మరచిపోయిరా. అం ధ్రమహాసభలో మొదట్లో నిజాంరాష్ట్రాంధ్రులనుగురించి ఆ తీర్మానములు చేయుచుండుటను నిజాంఆంధ్రసభవారు గుర్తించుచున్నారా.

చిలుకూరుసభాతీర్మానముచూచి నిజాంఆంధ్రులతో సంబంధములు (తెంపివేయుదలంచుచున్నారా.

ఇకముందు (బిటిషాంధ్రులను నిజాంఆంధ్రులు బహిష్కరింతురా. (బిటిషాంధ్రమహాసభకు పంపిణీలను గాయకులను, వారివారి గ్రంథములను రచనలను [illegible] నిజాంఆంధ్రులు [illegible] చిలుకూరుసభాతీర్మానముచూచి (బిటిషాంధ్రులు నిజాంఆంధ్రులతోకలసి పనిచేయు [illegible] వారు గ్రహించిరా.

ఇప్పుడు ఆంధ్రదేశములో ఏపక్షమునను ని జాందేశములోని ఆంధ్రులను మరచిపోవుటలేదని నిజాంఆంధ్రప్రముఖులు గుర్తించుచున్నారా. ఇప్పుడు ఆంధ్రదేశమునకు సంబంధించిన ప్రతిష్ఠలో నైజాంవారికి ప్రాతినిధ్య [illegible] వారుగుర్తించుచున్నారా.

నిజాం ఆంధ్రోద్యమ [illegible] [illegible] (శ్రీకొండవెంకట [illegible] కరావుపంతులు, [illegible], కవి, పండితుడు, గోల్కొండ పత్రికాధిపతియగు శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగార్లు మున్నగుప్రముఖులు చిలుకూరుతీర్మానము సమర్థింతురా, సమర్థింతురా.

ఎట్టిరాజకీయసంబంధములేని ప్రముఖులమరణమునకు సానుభూతిని తెలుపుట యుక్తతీర్మానమునట్లు నిజాం ఆంధ్రమహాసభవారు మానవత్వతీక భావము విద్యుక్తితోపదర్శించినచో ఎదురుండ [illegible] [illegible]. [illegible] నిజాంఆంధ్రమహాసభ [illegible] [illegible] (బిటిషాంధ్రులు [illegible] ఆంధ్రులనుగుర్తింపదగును. [illegible] తెలంగాణా [illegible] కోరుచున్నాము.

(వ్యాసకర్త ఆంధ్రమహాసభ వ్రుటయే [illegible] [illegible] ప్రముఖాధ్యక్షులు [illegible] పండితారు. గోప)

గుండేరావుగారి దానము

[illegible] గుండేరావుగారు [illegible] [illegible] [illegible] ౧౦౦ రూ దానముచేసినారు.

రెండు ఫర్మానులు

మాదిరె దక్కన్‌గారి

సంబంధములో

(౧) యూనాని జ్ఞాపక

శ్రీ.ఘ.వ. నిజాంప్రభువుగారు యీక్రింది విధముగా పవిత్ర ఫర్మానును ప్రకాశమానం చేసినారు:-

"ఆలీఘడ్ లో జ్ఞాపకమసీదు నిర్మించు విషయములో ఇదివరలో ఆజ్ఞ అయియున్నది. దానిని దృష్టిలో ఉంచుకొని ప్రతిసంవత్సరం ౧౨జమాదిఅవ్వల్ నాడు పత్ప్రభానులో ఒకదినము శలవై యుండును ఎందుకంటే అది ఒకముఖ్యమైన చారిత్రిక జ్ఞాపకచిహ్నము. అనాడు ఈ ప్రభువు మాదిరెదక్కన్ గారికై మసీదునిర్మించుసంకల్పం చేసినాడు.

(౨) అలీగడ్ విద్యార్థులకు బహుమతి

రెండవఫర్మాను జ్ఞాపకమసీదుకట్టడం పూర్తి అయినతర్వాత ఒకపుస్తకం సిద్ధం చేయబడును. అందులో ప్రభువు స్వహస్తముతో పీఠిక వ్రాయును. అందులో మాదిరెదక్కన్ గారి తుదిప్రయాణ ఫలములుండును పైగా మసీదుయొక్క ప్రారంభోత్సవపు రెండు పటాలుండును ఈ గ్రంథాలు ప్రతిముస్లింవిద్యాశీలవిద్యార్థికి ఒకొక్కటిచొప్పున ఉచితముగా బహూకరింపబడును. ఇదొక చారిత్రిక జ్ఞాపకచిహ్నము.

— —

మీబిడ్డకు సుస్తీగాయుంటే

బి. సి. పి. డబ్ల్యు

గ్రైప్ మిక్శ్చర్ వాడండి.

కడుపునొప్పి, అజీర్ణము, భేదులు, జలుబు, మత్తు మొదలగువాటిని పోగొట్టి రాకుండచేయును. పండ్లువచ్చునపుడు చాలముఖ్యము.

—o—

బెంగాల్ కెమికల్

కలకత్తా: బొంబాయి.

ఏజంట్లు, ఓరియంటల్ డ్రగ్ ఏజన్సీ

యూసఫ్ బిల్డింగ్, ఆబిద్ రోడ్

హైదారాబాదు-దక్కన్

దీర్ఘవ్యాధులు

శ్వరలో చంపవుగాని ఇంగ్లీషుమందులకు ఇంజక్షనులకుగుదురవు ఎంతకాలమునకు గుదిరినప్పటికి ఆయుర్వేదమూదు లేకుదర్చవలెనుగాని మరొకమందులుకుదర్చలేవు మాఇంట్లోవారికి ౯ ౧౦ సంవత్సరములనుంచియున్న దీర్ఘరోగములకుకొన్ని వేలరూపాయిలు ఖర్చుపర్చితిమి. తాత్కాలికగుణమే గాని పూర్తిగాకుదరలేదు. ఆయుర్వేదశాస్త్రజ్ఞులు, మంచి అనుభవజ్ఞులు, అనేకవేలకుందికి చికిత్సచేసి గొప్పప్రఖ్యాతినిబొందినవృద్ధవైద్యులు హైదరాబాదు-మలకపేటలో 252 బి. క్లాసు బిల్డింగులోవున్న డాక్టర్ రత్నం అండ్ సన్సు మెడికల్ హాల్ వద్దనుంచి మందులురప్పించి వారిసత్యంప్రకారం చాలాకాలంనుంచి వారిమందు లేవాడుచున్నాము. మాఇంట్లోఅందరం సంపూర్ణఆరోగ్యవంతులమైతిమి. ఎంతకఠినమైన దీర్ఘవ్యాధులైనప్పటికి క్షయ, ఉబ్బసం, పక్షవాతం, కీళ్లవాతం, తిమ్మెర్లు, మచ్చలు, పిచ్చికుష్ఠు, బొల్లి, భగంద్రం, స్త్రీలవ్యాధులు, గొంతుదాలికత్వం, చంటిపిల్లలవ్యాధులు, నపుంసకత్వం, అజీర్ణములమధుమేహంవగైరా అసాధ్యపురోగములన్నియు సంపూర్ణముగకుదర్చగలరు. గాని వారిమందులకు పథ్యముచేయవలసియుండును. పథ్యముసరిగాచేసినవారికిఇంతకంటెనమ్మకమైనవి మరొకమందులుండవని నాఅనుభవములో గ్యారంటీగాచెప్పగలను.

ఇట్లు,

జీబుళం మొల్లారెడ్డి,

ల్యాండ్ లార్డు [భూస్వామి].

కడప, 2-6-1941.

'ఓవల్ టిన్'

'OVALTINE బలము నొసంగు ఆహార పానీయము'

UNTOUCHED BY HAND

AN IDEAL BEVERAGE A COMPLETE FOOD

OVALTINE

TONIC FOOD BEVERAGE

LARGE SIZE

ఆరోగ్యకరమైన కుటుంబమే సుఖమైన కుటుంబము

ప్రతిచోట వేలకొలది ప్రజలు చేయుచున్నట్లే మీ కుటుంబములోనూ అందరికి 'ఓవల్టైన్'ను ఇవ్వండి. ఈమధురమగు పానీయమే ఆరోగ్యమును, బలమును, దీర్ఘాయువును గలుగజేయును. పెద్దలకును, పిల్లలకును దీనినువా ఇనమిక్కిలిఇష్టము. ఇందలి ప్రతిచుక్క దేహమును, మెదడును, నరములను ఆరోగ్యముగ నుంచును. ఆరోగ్యమువల్లనే మీబిడ్డలు సుఖంతురని జ్ఞప్తియుంచుకొనుడు.

ఓవల్టైన్' స్వభావసిద్ధమగు బలవర్ధకములైన బార్లీమాల్టు మీగడతో గూడిన ఆవుపాలతోను, ఇతర విటమినులతోను తయారుచేయబడినది. నకిలీ రకములను తీసికొనవద్దు. 'ఓవల్టైనే'కోనండి.

'ఓవల్ టిన్' బిస్కత్తులు:- రుచికరమైనట్టియు, జీర్ణశక్తి గలవియగు 'ఓవల్ టిన్' బిస్కత్తులే మీరు కొనుటకు మంచివి. నీటిలోనిప్రత్యేకత 'ఓవల్టైన్' ఉండుటయే. 4 ఔన్సులు, 8 ఔన్సులు ప్యాకెట్టులలోను 1 పౌను డబ్బాలలోను అమ్మబడును.

'ఓవల్ టిన్' త్రాగుటకు మనోహరమైన పానీయము. వేడిగాగాని చల్లగాగాని త్రాగవచ్చును. తయారుచేయుటసులభము. ప్రతిటిన్ను యందును సూచనలుగలవు. కెమిస్టులందరివద్దను, స్టోర్సులలోను దొరకును.

డిస్ట్రిబ్యూటర్లు.-గ్రహామ్స్ ట్రేడింగుకో, [ఇండియా] లిమిటెడు, కౌయితస్నీహాల్, 310/311 లింగశెట్టి స్ట్రీటు, మద్రాసు, మరియు బొంబాయి, కలకత్తా, కరాచీ రంగూనులలోగూడకలరు

మా తండ్రి నా పేరట ఒక . . .

డిఫెన్సు

సేవింగ్సు

సర్టిఫికెట్టు

కొనుచున్నాడు

మీ తండ్రి కూడానా!

పూర్తి వివరములకై యేపోస్టాఫీసు లోనైనను విచారించుడు.

హిమాయత్‌నగరు లాడ్జి

హిమాయత్ నగరు

(నారాయణగూడ) హైదరాబాదు

కాలేజి, హైస్కూలు, విద్యార్థుల భోజననివాస సౌకర్యార్థమై హిమాయతునగరములో ఈ లాడ్జి జూలై ౧వ తేదినుండి ఏర్పాటుచేయబడుచున్నది. నదుపాయములు తృప్తికరముగాయుండును.

కాలేజి, హైస్కూళ్ళకు, బస్సుస్టేషనుకు దగ్గఱగాయున్నది.

ప్రవేశముకోరువారు వెంటనే దరఖాస్తు ఫారములకై ఈక్రింది విలాసమునకు వ్రాయగలరు. జూన్ ౨౧వ తేది, దాటినతరువాత దరఖాస్తులుతీసుకొనబడవు.

ఇట్లు,

వి. బి. రాజు,

(గ్రామరుస్కూలు ఎదురుగా)

ఆబీదురోడ్డు హైదరాబాదు.

నిజాం కాలేజి

ఒక ప్రాతవిద్యార్థి మొర

గోలకొండపత్రికా సంపాదకులవారికి'-

మహాశయా,

తాము వృషనామ సంవత్సర వైశాఖ బII ౧౫ నాటితమపత్రికలో "నిజాముకాలేజి"ని గురించి వ్రాసినసంపాదకీయమునుచదివినాను. నిజాముకాలేజిలో స్థలముదొరకుటకై కొందరి విద్యార్థులకొరకు నేను బహుకష్టపడియుండినవాడను .అట్టికష్టముల నన్నిటిని తాముపత్రికా మూలకముగా వ్రాసినందులకు తమకెంతయు ధన్యవాదముల నర్పించుచున్నాను—

అయితే తామింకొక విషయమును గూర్చిగూడ చర్చించిన చాలబాగుండెడిది. నేనుయీసీట్లకొరకై పైరవిచేయుచు మా ప్రిన్సుపాలుగారైన ఖాదర్ హుసేన్ గారితో యీవిషయమువిపులముగ చర్చించితిని. వారిట్లుసెలవిచ్చియుండిరి "ఈసీట్లలోచాలమందినిజాముకాలేజిలో ఎందుకుఎక్కువగాపిల్లలనుచేర్చుకొనరు?అని అందరు సర్కారువారినిదూషించువారేగాని, యీవిషయమై తగుకార్యమునుచేసినవారు ఎవ్వరునులేరు. ఇక్కడ పెద్దపెద్దధనికులెందరు, ఆనగానవ్వాబులు,రాజాలు,మహారాజాలు, సేటులకొరకై నాకు పత్రములపంపెదరు_కాని అట్లుపత్రములపంపి మమ్ముల కష్టపెట్టుటకుబదులుగా ఆయువంటివారు యిద్దరుకలిసియిట్టికాలేజిని యింకొకదానినినిర్మింపజాలరా?యిప్పుడుఒక మద్రాసుపట్టణమునుతీసికొనండి అందులోరెండుమాత్రమే గవర్నమెంటు కాలేజీలుగలవు_కాని పబ్లికుకాలేజిలుమూడువేరేస్థాపింపబడియున్నవి వానిలోపచ్చయప్ప కాలేజీ సుప్రసిద్ధమైనది. పచ్చయప్పమాదిరి మనస్టేటులోకూడ ఎవరైనమహాత్ముడు ముందుకువచ్చిమరియొక కాలేజిని కట్టించిన యెంతబాగుండును. ఇప్పుడుమద్రాసు రాష్ట్రములో సాధారణముగాప్రతిచిన్నపట్టణమందును ఒకప్రయివేటుకాలేజి కలదు అందుకు ఉదాహరణముగా మనము చూచిన బెజవాడలోను, గుంటూరులోను, బందరునందును, రాజమండ్రియందును, తుదకు ఏదనపల్లియందును ఒక్కొక్కకాలేజికలదు అణ్ణామలై చెట్టిగారు ౨౫ లక్షలరూపాయీలనిచ్చి ఒకగొప్ప విశ్వవిద్యాలయమునే నిర్మించినారు. అట్టి అణ్ణామలై చెట్టియారంత పదంతలు ధనవంతులైన రాజాపన్నాలాల్ పిటి నవ్వాబె సాలార్ జంగు బహద్దర్ మొదలగువారు మనస్టేటులో యెందరోగలరు. వీరందరు ఎందుకుగాను కాలేజీలుకట్టించి ఉన్నతవిద్యనుపోషింపగూడదు. ఒకసర్కారువారినే దూషించినయేమిలాభము" అని వారువాకు ఒక పెద్దలెక్చరునువినిపించిరి, వారుచేసినప్రశ్ననిజముగా పబ్లికుఅడుగవలసినదే? మనస్టేటులో ఉన్నట్టిగా భాగ్యవంతులు, రాజాలు, మహారాజాలు, నవ్వాబులు, సేటులు, మరెక్కడనులేరు, వీరుతప్పక ముందుకువచ్చి ఉన్నతవిద్యకు సహాయపడవలసియున్నది

ఇంకొకచిన్నవిషయమునుగూర్చిగూడ యిందు వ్రాయదలచుకొన్నాను పోయిన సంవత్సరము సికింద్రాబాదులోనివారలు, అక్కడనున్న మహబూబుకాలేజిఅని అనబడు హైస్కూలును కాలేజిచేయవలయునని చాలకృషిసల్పిరి. కాని తగినద్రవ్యము చందాలవలన దొరకనందువలన ఆప్రయత్నము ఆగిపోయినదని వినియున్నాను, ఇందువలన మనవారికి ఉన్నతవిద్యాపత్తుమున ఎంతయుత్సాహముకలదో బోధపడగలదు. కాబట్టి ఒక్కగవర్నమెంటువారినే నిందించి ఏమియుప్రయోజనములేదు. మనరాష్ట్రములోనున్న ధనికులను జాగీరుదార్లను, రాజాలను, మహారాజాలను, నవ్వాబులను, సేటులనుగూడ యీవిషయమై నిందింపవలసియున్న"

ఇట్లు

విన్నవించుకొనుతమ విధేయుడు

నిజాంకాలేజి ప్రాతవిద్యార్థి

కావలెను

మెట్రిక్యులేషన్ పరీక్షకు ప్రైవేటుగా చదివి హైదరాబాదునగరములో జరుగుపరీక్షలకు కూర్చొనువారు కావలెను, ఆడవారు మగవారుకూడ తయారుచేయబడుదురు_ చదువు యిచ్చటకు వచ్చిగాని, పోస్టుద్వారా గాని చదువుకొనవచ్చును. ఇచ్చటకువచ్చి నేర్చుకొనువారికి భోజనగృహ వసతులుగలవు ఈనెలాఖరువరకే చేర్చుకొనబడుదురు_ సీట్లునిండిన వెనుక జేర్చుకొనబడవందున వెంటనే జేరవలెను. ఇచ్చటకువచ్చి చదువుకొనువారలకు నెలకు జీతము రూ_ 5/ పోస్టల్ ట్యూషన్ వారికి రూ_ 7/_

వివరములకు,

పాపులర్ కెమిస్ట్సు-

కె ఇ, యం, హాస్పిటల్ ఎదుట సికింద్రాబాదు

మంచిఫలితములుపొందవలెనంటే

సింహముమార్కు

(1) అన్నిరంగులపైంటులలో శ్రేష్ఠముగాపనికివచ్చు అసలైనడబిల్ బాయిల్డ్ అవిశెనూనె వాడుడు.

(2) ఫినైల్, వార్నీషులు,పాలిషులు మరియు అచ్చుసిరాలుకూడాదొరకును.

సరసమైనధరలు అన్ని పైంటు దుకాణములలో దొరకును.

తయారుదార్లు, విక్రయదార్లు:-

దిహైదరాబాద్,

ఆయిల్ అండ్,

పైంట్ కంపెనీ

బి. 83-3 పబ్లిక్ గార్డెన్ రోడ్

హైదరాబాదు (దక్కన్)

(ఖాన్ అండ్ సన్సు.)

అమాయకులగు

బాలురను

కష్టములనుండి

రక్షించుటకు

తల్లుల

ప్రథమకర్తవ్యము

●

పిల్లల ఆరోగ్యబలములకు

ఇన్ఫాంటోన్ను జ్ఞప్తియందుంచుకొనుడు

దేశమునందు సుప్రసిద్ధమైన ప్రయోజనకారి

సీసా 1కి 15 అణాలు ప్రతిచోట దొరకును.

ఇన్ఫాంటోన్

మాన్యూఫ్యాక్చరింగ్ కంపెనీ, హైద్రాబాదు-దక్కన్

Khn&Sons

అఖిలభారత కాంగ్రెసునందును, యితరప్రదర్శనములందును అనేకములైన బంగారు, వెండిపతకములు, యోగ్యతాపత్రములు పొందినది.

(100 సంవత్సరముల జయము)

డాII వాషిన్ గోపాల్

ఐ డైజ్డ

సార్సపరిల్లా

వేలకొలదిమంది యిది మంచి రక్తశుద్ధి వద్రావకమని నిరూపించినారు, ఇది రక్తశుద్ధి చేయుటయేగాక వృద్ధిపరచును, శరీరముపైనుండు నల్లనిమచ్చలను పోగొట్టును చెడురక్తమువలన గల్గుబలహీనత, బద్ధకము కండ్లజబ్బు, కాళ్లుచేతులు వాపు మొదలగువాటిలోను, వాతమునందును బాగుగా పనిచేయును.

వెల రు 1_4_0 పోస్టు ఖర్చులు వేరు

ఏజంటు. యం. డి. దత్తాత్రేయ అండ్ కో,

సుల్తాన్ బజారు, రెసిడెన్సీరోడు, హైదరాబాదు, దక్కన్

లూకోసెక్రిన్

LUCO SECRIN A SPECIFIC TREATMENT

బిళ్లలతో కుసుమరోగము

8 రోజులలో కుదిరినది.

వైద్యప్రపంచమున యీనూతనౌషధము శ్లాఘించినది.

మొన్న మొన్నటిదాకా స్త్రీలకు చాలాబాధాకరమైనదియు నష్టదాయమైనదియునగు కుసుమరోగముపూర్తిగా నయమగుటకు ఏమందుకునులొంగలేదు. కానియిప్పుడు ఒకగొప్పవైద్యుని అనేక సంవత్సరముల పరిశోధనాఫలితముగ 8 రోజులలోనే అవ్యాధి ఆశ్చర్యకరముగా నయమగుచున్నది మందుఉపయోగించుట మొదలిడగానే స్రావముఆగిపోయి చిరాకు, నిస్పృహ విచారము నడుమునొప్పులుమాయమగును. ఈవ్యాధికి కారణములగు ట్రైకొమోనాస్ అను క్రిముల లూకోసెక్రిన్ నందలి నిరపాయ క్రిమినాశక గుణములు గల్గిన ఓషధులచే నాశనముచేయబడును, అందువల్లనే లూకోసెక్రిన్ను వైద్యులు గొప్పపరిశోధనగా పరిగణించినారు.

84 మాత్రలుగల సీసా వెల రూ. 2-8-0

స్టాకిస్టులు:-సయ్యద్ అబ్దుర్ రజాక్, లెస్లీగే మొదలగువారు.

నమ్మకమైనఖాది చౌకమైన ధరలు

భాగ్యనగర వస్త్రాలయ తగ్గింపు ధరలు

గ్రామాదులలోనుండువారికి చేతినిండాపనికల్పించుటకును, విదేశవస్త్రముల వసరములేకుండ జేయుటకు ప్రతియింట ఖాదిప్రవేశింపజేయు నుద్దేశముగ ౯-౯-౪౧ ౨౮-౬-౪౧ జేష్ట బII ౩౦ మంగళవారము వరకు రూపాయిఖాది ౦-౧౪-౬ లకు విక్రయించుచున్నాము. కాబట్టి దేశాభిమానులెల్లరు ఈఅవకాశముతో లాభం పొందండి.

మావస్త్రాలయములో చేతితోవడికినేసిన శుద్ధమైనఖాది వస్త్రములు, దోవతులు, చీరెలు, ఉత్తరీయములు, కోట్లు, టోపీలు, బనియన్లు, షైలు, మఫ్లర్లు మొదలగునవి, సిద్ధపరచి యున్నాము.

ఇట్లు

భాగ్యనగర ఖాధి వస్త్రాలయము

సుల్తానుబజారు హైదరాబాదు దక్కన్

హైదరాబాదు ఖాది స్టోర్సు ఆబిద్-రోడు

చంటిబిడ్డల లివరు

మరియు ప్లీహముల జబ్బులు

జమ్మివారి లివరుక్యూరునే వాడండి

36 సంII క్రతమునుండి ప్రసిద్ధికెక్కినది

జమ్మివేంకటరమణయ్య అండ్ సన్స్

8 నాటైబజారు, మైలాపూరు, మద్రాసు.

"భాగ్యనగర పదబంధము" నెం. 5

మీరు కోరకయే
బహుమతుల
నిచ్చుకల్పవృక్షము.

రూ 1500

పారితోషకవర్షము
లందుకొని
ఆనందించండి.

ముగింపు తేది 22-6-41

కూపను ఒకటికి పాలీ 0_5_0 లేక బ్రిటిషు రూ 0_4_0 కాని నాలుగుకూపనులు పంపువారు పుచితముగా ఒకకూపను పంపుకోవచ్చు.

మొదటిబహుమానం		రూ 800-0-0
రెండవ	,,	,, 400-0-0
మూడవ	,,	,, 200-0-0

మరియు మెరిట్ బోనసులు

దీనితాలూకు సొల్యూషన్ సీలువేసి దక్కన్ క్రానికల్ పత్రిక ఆఫీసులో డిపాజిటుచేయబడినది.

కూపన్లు తెల్లకాగితములపైవ్రాసి ఎన్నైనా పంపవచ్చును. అచ్చుకూపన్లు కావలసిన 0_1_0 తపాలాబిళ్లకు ౧౫ కూపన్లుపంపబడును మనియార్డరు రసీదు కూపన్లతో జతపరచాలి సికింద్రాబాదువారు మాఆఫీసులోకూపన్లు అందచేసి రసీదు పొందవచ్చును పోస్టలు ఆర్డర్లు క్రాసు చేయగూడదు. కొత్త పజిలు నెం 6 బహుమానాలు పొందిన వారిపేర్లు 1_7_41 న వెలువడే తెలుగుతల్లి లో చూడండి.

1 న	రి	2 X	3 మ	■	4	5 వ	6 రా	త్రి
	■	7	న	వి	■	8		ము
ము	9	న		10 తే	11 క	12 జ		13 వ
■	ష	ము	■	14		ము	■	
15 ఆ	ణ	■	16 ప	■	ము	■	17	లు
ం	ము	■	18	క	■	■	ట	■
ధ్ర	■	19	కి		■	20	లు	21
	22	న	■	23		న	■	ము
	■	■	24	తి	■		■	

ఆధారములు (అడ్డము)

1 ఇది లేనిది సంగీతమా?
4. ఒక పండుగ
7. విజ్ఞాపనము
8. పర్వతము 12 ఒకనది
14 స్నేహము. 18, కల్ల (తలక్రింద)
19 ఇది లేని ఇల్లు వుందువా?
20 కాలువ (తలక్రింద) 22. కుండ
23. 'పనస' (కలగలుపు) 24. ప్రతివాడూ దీన్నిమించి పోకూడదు.

ఆధారములు (నిలువు)

(1) దీన్ని కాపాడుకొనుటకు అందరూ ప్రయత్నించాలి. (2) ప్రయాణము, (3) స్త్రీలయొక్క దీనిని కనిపెట్టుట కష్టము. [5] పద్మము. (6) సంగీతములో ఇది ముందర నేర్చుకొనరు (9) తమకులోకువైనవానిని ఇది చేయుటకుకొందరు వెనుదీయరు (10) అరణ్యములలో విరివిగాదొరకుతుంది. (11) సాధారణముగా అత్తకోడలున్న ఇంట్లో ఇది వుంటుంది (13) " " నాలుగు విధాలచెరుపంటారు పెద్దలు. (15) ఒక తెలుగువారపత్రిక. (16) పెళ్ళిళ్ళలో ఉపయోగిస్తారు. (17) నీటిలో మునిగియుంటే తక్కిన సంగతులు తరచూమర్చిపోతారు (19) వైద్యునికి ఇదంటేఇష్టము (20) దీనిలో క్రూరమృగాలు జాస్తిగావుంటాయి. (21) కామబాధలను రెకెత్తించుదైవము (23) భర్త సైదైవముగా పూజించినది.

(సున్న ఒకఅక్షరము క్రిందలెక్క. జవాబుకొరకు 0_1_6 పోస్టేజి బిళ్ళ పంపాలి)

వివరాలకు - మేనేజరు.

భాగ్యనగర పజిల్సు,

Opp: రైల్వేస్టేషను, సికింద్రాబాదు—దక్కన్,

పాకిస్థానువలని అనర్థములు

దేశవిభజన ప్రతికూల మహాసభలో ఉపన్యాసములు

కుంభకోణం, జూన్ ౯

నేటిమధ్యాహ్నము దక్షిణఇండియా విభజన ప్రతికూలమహాసభలో సధ్యక్షతవహించుచు పాకిస్థాను భవిష్యత్ భారతదేశ సౌభాగ్యమునకు భంగకరమనియు, దేశమునువిభజించుట చాల ప్రమాదముతోను, ఉపద్రవముతోను కూడియున్నదనియు,మధ్యరాష్ట్రపూర్వప్రధానమంత్రిమహమ్మదుయూసుఫ్ షరీఫ్ గారు ప్రకటించిరి భారతదేశము శాంతిపరుచుటకుబదులు, ఈపాకిస్థానవలన స్పర్థలు అంతఃకలహములు హెచ్చునని ఆయనచెప్పెను, ఇట్టిస్వాతంత్ర్య మెవ్వాళ్లుండును? అనియడిగెను, భారతదేశమును విభజించుటవలన దేశమునకుగాని, హిందువులకుగాని, మహమ్మదీయ సంఘమునకుగాని హితముకలేదని ఆయనప్రకటించెను.పశ్చిమోత్తరసరిహద్దురాష్ట్రము, బెంగాల తప్ప యితరప్రాంతములయందు నివసించుచుమహమ్మదీయుల సమస్యలు దీనివలన పరిష్కారముకావు. ఒకవేళ కాంగ్రెసువారు మహమ్మదీయులను కష్టపెట్టుచుండినచో పాకిస్థానులో యిట్టికష్టములు హెచ్చును గాని తగ్గవు అనిఆయనచెప్పెను,

తర్వాత మౌల్వీ ఒబీదుల్లాగారుపన్యసించుచు తమరాజ్యము కేవలము ముస్లింరాజ్యము కాదని మ-ఘ-వ-నిజాం ప్రభువుగారు గావించిన ఫర్మానుగమనించదగియున్నదనిరి. భారతదేశంలో తననివాసముకున్నచోట విదేశిగాని ముసల్మానుడు తనదేశమని చెప్పుకొనవచ్చును కాని అదితన సొంతసొత్తుమాత్రమేఅని చెప్పటతగదు తేనిచో మ-ఘ-వ-నిజాం గారు తమకుతమరాజ్యముపై సర్వాధికారముండగా అదిముసల్మానునిరాజ్యమనిచెప్పియేయుందురు కాని ముసల్మానులు నేడు వాస్తవపరిస్థితులను గమనించునట్లు లేదు, కొన్ని ముసల్మానుసంస్థానాల శైథిల్యమువల్ల మరింతగందరగోళము జరిగినది ఈ సంస్థానములు ముసల్మాను ప్రపంచ నాయకులుగ తలచబడుచున్నవి. అసలు వాస్తవమేమనగ ఆసంస్థానములే యూరపీయుల అధికారమునకు లొంగియున్నవని ఒబీదుల్లాగారనిరి

"యూరపులోమార్పులు భారతదేశమునకు కూడ మార్పులనుకలిగించకతప్పదు. భారతదేశంపైపరిపాలనాధికారముగల యూరపీయులద్వారా ఈమార్పుజరుగును ఈసమయంలో యూరపీయువిప్లవసిద్ధాంతములను జీర్ణించుకొన్నవారికినాయకత్వము నప్పగించినచో తమసోదర ముసల్మాను విప్లవకారులచే తీణగతికి తేబడిన బోఖారాముసల్మానులవలెనే భారతీయముసల్మానులును బాధపడగలరు రాజకీయమైనఅధికారంగాని,సైనికబలంగానిలేని సోమరిధనవంతులను నమ్ముటకూడ ప్రమాదకరమే వాస్తవములను తెలిసికొని, ప్రజాస్వామికప్రభుత్వమును ఏర్పాటుచేయుటచేకలిగిన పరిస్థితిని ఉపయోగించుకొని లాభముపొందుటకు నిశ్చయముచేసికొనుటఒకటేరుచివిమోచనోపాయము" అని ఒబీదుల్లాగారు చెప్పిరి.

జాతీయ

గ్రంథములు

హైందవ ధర్మవీరులు	౦-౬-౦
పాథమిక స్వత్వములు	౦-౫-౦
కమాల్ పాషా జీవితము (రెండు భాగములు)	౦-౧౨-౦
ప్రజలు—ప్రభుత్వము	౦-౬-౦
ఔంధు సంస్థానము	౦-౫-౦
కాంగ్రెసు-సంస్థానములు	౦-౬-౦
సంస్థానసమస్యలు	౦-౬-౦
నాగిమహాత్ముడు (రెండుభాగములు)	౦-౧౨-౦

సభ్యులకు ప్రత్యేకవెల

వార్షికమూల్యము రు ౧-౮-౦

దేశోద్ధారక గ్రంథమాల

సికింద్రాబాదు.

సిరియాకథ

సిరియాదేశము పాలెస్టయినుకుఉత్తరమునను అరేబియాకు వాయవ్యదిశనుఉన్నది అదిమధ్యధరాసముద్రతీరము వెంట పాలెస్టయిను వ్యాప్తియేగాని క్రొత్తభూభాగముకాదు ఈదేశంలోని అలెప్పో, డమాస్కస్ మున్నగునట్టిప్రధాననగరప్రదేశములుచాలా,ఉష్ణప్రాంతములు. వీటికిసముద్రముమీదనుండివీచేచల్లగాలి తగులకుండ లెబనాన్లోనికొండ యడ్డము, సిరియాలోభూములసారముకేవలము జలాశయములనుండి కాలువద్వారా నీరువచ్చినవేగాని సరిగాఉండదు.

సిరియాలోనానాజాతుల ప్రజలున్నారు, ఎక్కువమంది ముసల్మానులు, అరబ్బీ భాష వారిభాష.

గతవిరోపా మహాసంగ్రామానికి ముందు సిరియాతుర్కీలో ఒకభాగమైయుండెను కాని యుద్ధానంతరము జర్మనీమిత్రదేశంగా నుండినతుర్కీఓడించబడినతర్వాత సిరియాఫ్రాన్సు పరిపాలనక్రిందికివచ్చెను ఇప్పటియుద్ధప్రారంభములో బ్రిటిషుమిత్రమైయుండిన ఫ్రాన్సుజర్మనీచే గెలువబడినది. కాబట్టిజర్మనులుసిరియాలోచేరి ఇరాఖునుపట్టుకొనయత్నించగలిగియున్నారు, ఇపుడుజర్మనీ సిరియాను, తుర్కీకినిఅవలపడమటనుండే యూరపుఖండమునంతయు జయించినది కాని యూరపుఖండానికిని,సిరియా పాలెస్టయినులకును మధ్యగ్రీసుకుచెందిన క్రీటుదీవియు, బ్రిటిషువారిచేపాలితమైన సైప్రస్‌దీవియు ఉన్నవి వీటిలోక్రీటుజర్మనులవశమైనది. ఇపుడు సైప్రసునుండిబ్రిటిషునౌకలు సిరియామీదుగా ఇరాఖునుసేనలగొంపోవు జర్మనునౌకలపై దెబ్బతీయజాలుచున్నది అందువల్లజర్మనులు సైప్రసునుకూడ పట్టుకొనజూచుచున్నారు

క్రీటుదీవి

క్రీటుదీవిగ్రీసుకు దక్షిణంలోఉన్నది. ఇదిఒకమూలనుంచి ఇంకొకమూలకు సికింద్రాబాదునుండి వాడివరకుఉన్నంతపొడుగుండును.ఈదీవిఉత్తరభాగమునని మెన్నలి సముద్రతీరప్రదేశమున్నది ఇక్కడకొండలు గోడలవలెనుండి మంచిఓడరేవులు ఏర్పడియున్నవి. ఈదీవిలో చాలభాగము కొండలమయము కొన్నికొండలపై మంచుసంవత్సరంలోచాలకాలము కప్పియుండును, పల్లపుభూములలోపాగాకు, పత్తిపండించబడును. అడవిమేకసాధారణంగా తిరిగేజంతువు ఇక్కడికంచరగాడిదెలు ప్రశస్తమైనవి. ఇక్కడిజనులలోఎక్కువమందిగ్రీకులును, ముసల్మానులును నైయున్నారు. వీరుబలవంతులు, ధైర్యశాలురు.

ఆస్టర్ దంత మంజన

ఇది ప్రతివారికి అందుబాటులోనున్న గొప్పదంతధావన మంజనము దీని యుపయోగమువల్ల పండ్లవెంట నెత్తురుకారుట, చిగుళ్లువాచుట, నోటిదుర్గంధము ఆశ్చర్యకరముగా నిల్చిపోవును రెండుమూడు దినములలోనే గుణము విదితమగును. తెలగలటూత్ పేస్టులతో సరిసమానము

వెల పొట్లం 1కి 0-1-0

వేప్రిన్

సాటిలేనిమందు తిరుగుడులేనిమందు

గజ్జి, దురదకు, తామరకుఅన్ని చర్మవ్యాధులకు

నరుకులకు, తేలుకాటుకు

అమోఘంగా, అద్భుతంగా పనిచేస్తుంది.

పెద్దసీసా — 7 అణాలు చిన్నసీసా — 4 అణాలు

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,

చిక్‌పేట్, బెంగుళూరుసిటీ.

ఏజంట్లు:-పి. వెంకటస్వామి అండ్ సన్సు,

ఇంపీరియల్ పోస్టాఫీసుయెదుట, హైద్రాబాదు దక్కన్

లక్ష్మీస్టోర్సు సికింద్రాబాదు రైల్వేస్టేషను ఎదుట, సికింద్రాబాదు.

నీవు శ్రద్ధవహించి కష్టపడకున్న పట్టభద్రుడవు కాజాలవు

విశాలాక్షి, యథా ప్రకారముగా నీ అన్ని పేపర్లను చెడగొట్టినావు. నీ సమాచారమేమి? నీవు శ్రద్ధ వహించి కష్టపడకపోతే పరీక్షకు వెళ్లి నను ప్రయోజనము లేదు

మాస్టరుగారూ, ఎంతో ప్రయత్నించుచున్నాను. కాని, ఎప్పుడూ శ్రమ చదువుమీద మనస్సే లేదు

ఎల్లప్పుడూ శ్రమ కలుగుట సహజమైనది కాదు. డాక్టర్ సలహా ఎందుకు తీసుకోకూడదు?

డాక్టరుగారూ, పొద్దున లేచినప్పుడు కూడా శ్రమగా నుండును.

నిన్ను "ఉదయపు అలసట" బాధించుచున్నది నీవు పగలు వినియోగపరచిన శక్తిని నిద్రించునపుడు తిరిగి సంపాదించుట లేదు. జ్వరము, మరితర రోగాదులచే కష్టపడిన వారికి యిచ్చిన సుగమే హార్లిక్స్ నీకును యిచ్చి నిన్ను శక్తివంతునిగా చేసి చైతన్యవంతునిగా చేయును. ఇప్పటినుంచే హార్లిక్స్ సేవించుము.

మాస్టరుగారూ, నాకు చైతన్యమును చేకూర్చినందుకు, నా ప్యాసుకు ఈ హార్లిక్సే కారణము దీనికి నేను కృతజ్ఞుడను

సంతోషమైనది. కొంతకాలము క్రిందట నీకు ఏలాటి భాగ్యము లేదని తలచి యుంటిని. నీయొక్క పాసానము అమోఘమైనది

హార్లిక్స్ సేవించుడు

మిమ్ములను "ఉదయపు అలసట" నుండి రక్షించును. మీరు సుఖనిద్ర పొందెదరు, ఉత్సాహముతో లేచెదరు, కోల్పోయిన చైతన్యము త్వరలో సంపాదించెదరు

అందరు డీలర్ల వద్ద దొరకును

రాత్రికాలమందు వేడిపాలతో గ్లాస్కో బిస్కత్తులను తీసికొనుడు

పీక్ ఫ్రియన్స్ గ్లాస్కో బిస్కట్టులు

కత్తితో పొడిచినట్లు బాధ

చురుకుగాపోట్లు పొడిచినట్లుండే బాధలు, రాత్రులయందుయు మీకు నిద్రపట్టనీయకుండా చేసి పనిచేయుట కశక్తులనుగాచేయును. అవియన్నియు కొంచెము లిటిల్సు ఓరియంటలు బాంరుద్దినవెంటనేమాయమగును

తలనొప్పి, వీపులోనొప్పి, బెణిపోటు, పంటినొప్పి, మరియు ఇతరకండరముల నొప్పులు ఈమందుయొక్క గుణము చేతగ్గిపోవును. ఇదిఅసమానమైనది- ఒకసారిఉపయోగించినచో ఎల్లప్పుడు అదే వాడెదరు-

లిటిల్సు ఓరియంటల్ బాం

SAHARA CHEAP TRADE MARK MADE IN U.S.A.

5 అణాలకు 10